## క్లుప్తంగా

### సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా యూజీసీ గైడ్‌లైన్స్



మాట్లాడుతున్న రఘురాం

**తెయూ(డిచ్‌పల్లి):** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నూతన మార్గదర్శకాలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యులు రఘురాం అన్నారు. సోమవారం తెలంగాణ యూనివర్సిటీ బాయ్స్ హాస్టల్‌లో నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్సిటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేసేలా ఉన్న ఈనిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. యూజీసీ చట్టబద్ధమైన స్వతంత్ర సంస్థ అని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన సొంత ఎజెండాను యూనివర్సిటీల్లో అమలుపరిచేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ కన్వీనర్ సాయి, కో కన్వీనర్లు సంజయ్, చందు, విజయ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

### జీజీ కళాశాలలో అధ్యాపకులకు క్రీడా పోటీలు



పోటీలు ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్

**నిజామాబాద్‌నాగారం:** నగరంలోని జీజీ కళాశాల ఆవరణలో అధ్యాపకులు, సిబ్బందికి క్రీడా పోటీలు సోమవారం ప్రిన్సిపల్ రామ్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధ్యాపకులలోని ప్రతిభను గుర్తించడానికి, ఉల్లాసమైన వాతావరణాన్ని కల్పించడానికి క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ బాలమణి, అకడమిక్ కో ఆర్డినేటర్ ఐ.గంగాధర్, పరీక్షల నియంత్రణాధికారి భారత్ రాజ్, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డా.రామస్వామి, సూపరిండెంట్ ఉదయ్ భాస్కర్, వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

### బీఎల్‌టీయూ మహాసభలు జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సిద్దిరాములు

**నిజామాబాద్ సిటీ :** బీఎల్‌టీయూ ద్వితీయ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు సిద్దిరాములు కోరారు. సోమవారం జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఆఫీసు బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 29, 30న నిజామాబాదులో నిర్వహించాలని తీర్మానం చేశారు. తెలంగాణలోని 13 జిల్లాల్లోని బీడీ కార్మికులు, ప్యాకర్లు, బట్టి, చటన్ కార్మికులతో ఏప్రిల్ 29న భారీ ర్యాలీ నిర్వహించి, భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. నాయకులు ఎల్లయ్య, ఆంజనేయులు, బి.జగదీష్, సయ్యద్, పోశవ్వ, వేణు పాల్గొన్నారు,

### ప్రభుత్వం జారీచేసిన డ్రాఫ్ట్ జీవోలను సవరించాలి

**నిజామాబాద్ సిటీ :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కనీసవేతనాల డ్రాఫ్ట్ జీవోలను సవరించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు రమ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కనీస వేతనం రూ.26వేలు అమలుచేయాలన్నారు. సమావేశంలో నాయకులు నూర్జహన్, కటారి రాములు, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

### ఈఈ శ్రీమన్నారాయణకు సత్కారం

**నిజామాబాద్‌నాగారం :** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షులు సుమన్ ఆధ్వర్యంలో జిల్లా రహదారులు భవనాల శాఖ నిజామాబాద్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఈఈ శ్రీమన్నారాయణను సోమవారం తన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీమన్నారాయణ ఈనెల 1న బాధ్యతలు స్వీకరించడంతో వారు పుష్పగుచ్ఛం అందించి సత్కారించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి శేఖర్, గౌరవ అధ్యక్షులు చిట్టి నారాయణరెడ్డి, నగర అధ్యక్షులు జాకీర్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, నాయకులు, జాఫర్,ప్రకాష్,అన్వర్ పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలకు పరామర్శ

**ఇందల్వాయి:** ఇందల్వాయి మండలం ఎల్లారెడ్డిపల్లి , గౌరారం గ్రామాల్లో బాధిత కుటుంబాలను సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్‌కులచారి పరామర్శించారు. ఈకార్యక్రమంలో నాయుడు రాజన్న, సత్యనారాయణ, కిషన్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రావణ్, వినోద్, ఎర్రన్న, ప్రశాంత్, రాజ్ కుమార్, చిన్నారెడ్డి , బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అదుపు తప్పితే.. అంతే సంగతులు

- బైపాస్ రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న డ్రెయినేజీ
- కానరాని విద్యుత్ దీపాలు
- రాత్రివేళ ప్రమాదాలు సంభవించే అవకాశం



బైపాస్ రోడ్డుకు ఆనుకొని ప్రమాదకరంగా ఉన్న డ్రెయినేజీ

**నిజామాబాద్‌అర్బన్ :** నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ రోడ్డుకు ఆనుకొని ఉన్న డ్రెయినేజీతో ప్రమాదం పొంచి ఉంది. కంఠేశ్వర్ నుంచి ప్రారంభమయ్యే ఈప్రధాన డ్రెయినేజీ పులాంగ్ వాగులో కలుస్తుంది. రోడ్డుకు ఇరువైపులా ఎలాంటి రక్షణ గోడలు లేవు. వాహనాలు అదుపుతప్పితే నేరుగా డ్రెయినేజీలో పడిపోయే అవకాశం ఉంది.

మాధవనగర్ వద్ద రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరగుతుండటంతో ఈ దారి గుండా వాహనాల రద్దీ పెరిగింది. ఈదారిలో విద్యుత్ దీపాలు కూడా లేవు. రోడ్డు ఎత్తుగా ఉండడం, డ్రెయినేజీ లోతుగా ఉండడంతో రాత్రివేళ ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మరో వైపు వ్యాపార సముదాయాలు ఏర్పాటు కావడంతో వాహనాల రద్దీ పెరిగింది. రోడ్డుకు ఆనుకొని ఉన్న డ్రెయినేజీకి రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

#### అధికారులు స్పందించాలి



బైపాస్ రోడ్డులో ఉన్న డ్రెయినేజీకి ఇరువైపుల రక్షణ గోడలు ఏర్పాటు చేయాలి. విద్యుత్ దీపాలు అందుబాటులో లేకపోవడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి.

–చిరంజీవి, నగరవాసి

# గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- మిట్టాపల్లిలో ఘనంగా బీరప్ప కల్యాణం



బీరప్ప ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

**డిచ్‌పల్లి:** మిట్టాపల్లి గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. సోమవారం గ్రామంలో సోమవారం గొల్లకుర్మ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప పండుగను ఘనంగా నిర్వహించారు. బీరప్ప కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. గొల్ల కుర్మ సంఘం సభ్యులు భూపతిరెడ్డిని గొంగడి గొర్రెపిల్లతో ఘనంగా సత్కరించారు. గొల్లకుర్మలు బీరప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేసేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, నవీన్‌గౌడ్, మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, సొసైటీ చైర్మన్ రాంచందర్‌గౌడ్, శ్రీనివాస్, రాజు, నాయకులు గాంధారి రాజు, గంగాధర్, సాయిలు, బిల్లరమేష్, గొల్ల కుర్మ సంఘం సభ్యులు మల్లయ్య, శివయ్య, మారుతి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**వేంకటేశ్వరస్వామి కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**నిజామాబాద్‌రూరల్ :** మండలంలోని ఆశోక్‌ఫారం లో గల శ్రీవైభవ వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని అర్చకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి హాజరై కల్యాణాన్ని తిలకించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, ఆగ్గుభోజన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



సాధించిన అవార్డులతో విద్యార్థులు

**సిరికొండ:** జాతీయ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్, స్పెల్‌బీ పోటీల్లో సిరికొండ సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపల్ రావుట్ల నర్సయ్య సోమవారం తెలిపారు. అబాకస్‌లో ఇద్దరు ప్రథమ టాపర్లుగా నిలిచి ఛాంపియన్‌షిప్ అవార్డుతో పాటు రూ.ఐదు వేల నగదు, వేదిక్ మ్యాథ్స్‌లోఒకరు ద్వితీయ టాపర్‌గా నిలిచి బెస్ట్ పర్‌ఫార్మర్ అవార్డుతో పాటు రూ. రెండు వేల నగదు, నలుగురు విద్యార్థులు రైజింగ్ స్టార్స్ అవార్డులు సాధించారన్నారు. విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ లాబ్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు అవార్డులు సాధించినట్లు ఆయన తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, పూజిత్, విద్యార్థులు పాల్గొన్నారు.



మహిమను సన్మానిస్తున్న యూత్ సభ్యులు

**క్రీడాకారిణికి సన్మానం**

**నిజామాబాద్ రూరల్:** జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారిణి మహిమను సోమవారం వివేకనంద యూత్ సభ్యులు అభినందించారు. హర్యానాలో నిర్వహించిన జాతీయ స్థాయి 37వ నేషనల్ నెట్ బాల్ పోటీల్లో తెలంగాణ జట్టు రెండో స్థానంలో నిలిచింది. ఈజట్టులో జిల్లా నుంచి మహిమ పాల్గొన్నారు. మహిమ సారంగపూర్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. పాఠశాల ప్రాంగణంలో మహిమను వారు సన్మానించారు. వివేకనంద యూత్ అధ్యక్షుడు సాయిరాం, ఉపాధ్యక్షుడు అంజి, కోశాధికారి నాగరాజు,నవీన్, కార్యదర్శి మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరిలో సస్యరక్షణ చేపట్టాలి



**జక్రాన్‌పల్లి:** వరిపంటలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ అవసరమైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సస్యరక్షణ కేంద్రం ప్లాంట్ ప్రొటెక్షన్ మేనేజర్ వెంకట్‌రెడ్డి సూచించారు. సోమవారం జక్రాన్‌పల్లి మండలంలోని కలిగోట్‌లో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ, కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్‌వారి సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు క్షేత్ర స్థాయిలో సస్యరక్షణ చర్యలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సస్యరక్షణ కిట్లు అందించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి దేవిక, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హనుమప్పగౌడ్, రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



కొలువుదీరిన రేణుక ఎల్లమ్మ



ఎల్లమ్మ కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

**నిజామాబాద్ రూరల్:** నగరంలోని వినాయక్‌నగర్‌లో 100 ఫీట్ల రోడ్డు వద్ద గల మావురాల రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు కొనసాగాయి. నందిపేట్ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు మంగి రాములు మహారాజ్, మల్లారం లింగేశ్వర గుట్ట ఆశ్రమ వ్యవస్థాపకులు పిట్ల కృష్ణ మహరాజ్ నేతృత్వంలో సోమవారం ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రాణ ప్రతిష్ట, శిఖర ప్రతిష్ఠాపనోత్సవం వేడుకలు వైభవంగా నిర్వహించారు. రేణుక ఎల్లమ్మ జమదగ్ని కల్యాణాన్ని పండితులు వైభవంగా నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వీరిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు రత్నాకర్‌గౌడ్, బుచ్చాగౌడ్, సుదర్శన్ గౌడ్, పరుశురాం గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సుభాష్ గౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**సిరికొండ:** మండలంలోని కొండూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు సోమవారం ప్రారంభించారు. రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి రూ.ఐదు లక్షల నిధులు మంజూరు చేశారని వారు తెలిపారు. నాయకులు చల్ల రాజారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ దశరథ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సదానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లారం గండి వద్ద ప్రమాద సూచికల ఏర్పాటు



మల్లారం గండి వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేస్తున్న పోలీసులు

**నిజామాబాద్ రూరల్ :** రూరల్ మండలంలోని మల్లారం గండి వద్ద గల మూల మలుపుల వద్ద పోలీసులు ప్రమాద సూచికలు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఏసీపీ నారాయణ ఆదేశాల మేరకు రూరల్, ట్రాఫిక్ పోలీసులు సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రయాణికులు నెమ్మదిగా వెళ్లాలని పోలీసులు సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్, రూరల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణాలపై అవగాహన



మాట్లాడుతున్న ఎంపీడీవో రాములు నాయక్

**ధర్పల్లి:** మండలంలోని సీతాయిపేట్ గ్రామంలో సోమవారం జిల్లా గృహ నిర్మాణ కార్యాలయ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రభు, సహాయక డైరెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇందిరమ్మ గృహ నిర్మాణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామంలో 113 మంది లబ్ధిదారుల ఎంపికయ్యారు. ఈసందర్భంగా నిర్మించనున్న ఇందిరమ్మ ఇల్లు నమూనా బ్లూ ప్రింట్‌ను ప్రదర్శించారు. ప్రభుత్వం అందించే రూ.5 లక్షల్లో గృహ నిర్మాణం ఏ విధంగా చేపట్టాలో లబ్ధిదారులకు వివరించారు. అనంతరంగ్రామంలో మొదటి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి అధికారులు మార్కింగ్ చేసి, భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, ఏపీవో రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సింగ్‌పల్లి గ్రామంలో..**

**మోపాల్(నిజామాబాద్‌రూరల్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రాములు నాయక్ సూచించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి పైలెట్ ప్రాజెక్టుగా నర్సింగ్‌పల్లి గ్రామం ఎంపిక కావడంతో, ఇటీవల ఎమ్మెల్యే భూపతిరెడ్డి మంజూరుపత్రాలు అందజేశారని తెలిపారు. సోమవారం గ్రామంలో లబ్ధిదారులతో ప్రీ గ్రౌండింగ్ అవగాహన సదస్సును నిర్వహించారు. 106 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, ఇప్పటికే 56 మంది నిర్మించుకునేందుకు ముందుకు వచ్చారన్నారు. సమావేశంలో ఎంపీఓ కిరణ్‌కుమార్, హౌజింగ్ ఏఈ నీవర్తి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



సీతాయిపేట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

## ఘనంగా గ్రాండ్ పేరెంట్స్‌డే




**నిజామాబాద్‌అర్బన్ :** నగరంలోని ఎస్ఆర్ డిస్కవరీ పాఠశాలలో సోమవారం గ్రాండ్ పేరెంట్స్‌డే ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థుల నాయనమ్మ , అమ్మమ్మలు రకరకాల వంటకాలను తయారు చేసి ప్రదర్శనలో ఉంచారు. మనమలు ,మనవరాండ్లతో కలసి చేసిన నృత్య ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. ఎస్ఎస్ఆర్ పాఠశాల ఎండీ మారయ్య గౌడ్, సీఈవో హరిత గౌడ్, డైరెక్టర్ హర్షిత్ గౌడ్, ప్రిన్సిపల్ భాస్కర్ మెరీగ, పాల్గొన్నారు.

### 'పది' పరీక్షల్లో మార్పులు సరికాదు

**నిజామాబాద్‌అర్బన్ :** రంజాన్ మాసం పురస్కరించుకొని పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షల్లో మార్పులు చేయడం సరికాదని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ప్రవీణ్ అన్నారు. సోమవారం నగరంలోని కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 6 నుంచి జరిగే పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్ష వేళల్లో మార్పులు చేస్తూ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఒక సర్క్యూలర్ విడుదల చేయడంపై మండిపడ్డారు. రంజాన్ మాసం, విద్యార్థుల పరీక్షలకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో కంఠేశ్వర్ జోనల్ ఇన్‌చార్జి దుర్గా దాస్, కార్యకర్తలు సిద్ధు, రాజేష్, పాల్గొన్నారు.

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 87,800 | వెండి(కిలో) | 99,000 |
| 22 క్యారెట్స్ | 81,030 | | |

– నిజామాబాద్ బిజినెస్

### మాంసం ధరలు

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్స్‌డ్ | 140 |
| | | లైవ్ | 90 |
| స్కిన్‌లెస్ | 160 | మటన్ | 800 |

### కూరగాయల ధరలు(రూ.)

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 6 | 12 | గాజరుగడ్డ | 30 | 50 |
| బెండకాయ | 40 | 60 | పచ్చిమిర్చి | 25 | 50 |
| బీరకాయ | 50 | 70 | దోసకాయ | 30 | 50 |
| దొండకాయ | 30 | 50 | ఆలుగడ్డ | 20 | 40 |
| బీర్నిసుకాయ | 30 | 50 | గోబిగడ్డ | 15 | 30 |
| కాకరకాయ | 40 | 60 | గోబిపువ్వు | 20 | 40 |
| వంకాయ | 10 | 20 | బీట్‌రూట్ | 25 | 50 |
| పాలకూర | 20 | 40 | కరివేపాకు | 60 | 110 |
| మెంతికూర | 30 | 50 | చామగడ్డ | 40 | 60 |
| కొత్తిమీర | 20 | 40 | గోరుచిక్కుడు | 50 | 70 |
| పుదీనా | 40 | 80 | చిక్కుడుకాయ | 40 | 60 |
| క్యాప్సికం | 40 | 60 | | | |

– సుభాష్‌నగర్

### వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | ఛావా(హిందీ)-11.00.4.40.7.30. 10.20 – అగత్యా(తెలుగు)-1.40 |
| స్క్రీన్-2 | అగత్యా(తెలుగు)-11.00, 4.40 మజాకా(తెలుగు)-1.45, 7.35, 10.30 |
| స్క్రీన్-3 | గార్డ్(తెలుగు)-10.50 రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్(తెలుగు)-1.40, 7.30 శబ్దం(తెలుగు)-4.40, 10.20 |

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | ఛావా(హిందీ)-10.05 మజాకా(తెలుగు)-1.25 టర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-4.30, 7.40, 10.50 |
| స్క్రీన్-2 | మజాకా -10.00,4.15 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-1.05 ఛావా(హిందీ)-7.20, 10.40 |
| స్క్రీన్-3 | రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-9.40 ఛావా(హిందీ)-12.50 తండేల్(తెలుగు)-4.10, 10.20 మజాకా(తెలుగు)-7.15 |
| స్క్రీన్ -4 | ఓయ్(తెలుగు)-10.05 జాబిలమ్మ నీకు అంత కోపమా(తెలుగు)-1.30 ఛావా(హిందీ)-4.20 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)- 7.40 మజాకా(తెలుగు)-10.40 |
| లలితామహల్ | తండేల్(తెలుగు) |
| దేవి | మజాకా(తెలుగు) |
| నటరాజ్ | ఛావా(హిందీ) |
| విజయ్ | సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) |

## రాష్ట్రస్థాయి తైక్వాండోలో జిల్లాకు పతకాలు



పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు

**నిజామాబాద్‌నాగారం:** రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లాకు పతకాల పంట పండింది. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో గ్రాండ్ మాస్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం తైక్వాండో పోటీలు జరిగాయి. జిల్లాకు చెందిన క్రీడాకారులు 27 గోల్డ్, 9 సిల్వర్, 2 కాంస్య మెడల్స్ సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ బస్వా లక్ష్మీనర్సయ్య, కోచ్ మనోజ్ అభినందించారు. ప్రెసిడెన్సీ స్కూల్ మేనేజ్‌మెంట్ పవన్ కుమార్, తదితరులున్నారు.

### నేడు భారతీయ కిసాన్ సంఘ్ సంస్థాపన దినోత్సవం

**నిజామాబాద్ రూరల్:** నగరంలోని మారుతి నగర్ గణేష్ భవన్‌లో మంగళవారం భారతీయ కిసాన్ సంఘ్ సంస్థాపన దినోత్సవం నిర్వహించనున్నట్లు అఖిల భారత అధ్యక్షుడు సోమవారం కొండెల సాయారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ భవన్‌లో ఉదయం 10.30 గంటలకు సమావేశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి సంఘ్ అనుబంధ సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్లు, సీఈవోలు, డైరెక్టర్లతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు హాజరు కావాలన్నారు.

### రేపు ఉద్యోగ మేళా

**నిజామాబాద్‌నాగారం:** జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల 5న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి మధుసూదన్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసిస్ట్, జూనియర్ అసిస్టెంట్, ఆడిటర్, సీఎస్‌ఏ పోస్టులకు మెడ్‌ప్లస్ కంపెనీ జాబ్‌మేళా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఇంటర్, బీఫార్మసీ, ఎంఫార్మసీ, ఏదైనా డిగ్రీ పాసైన వారు ఉద్యోగాలకు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు శివాజీనగర్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు హాజరుకావాలని తెలిపారు. వివరాలకు 99487 48428, 63057 43423, 77022 59070 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

### గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ఖలీల్‌వాడి:** నగరంలోని ఒకటో టౌన్ పరిధి ప్రభుత్వ ఆస్పత్రి వద్ద పార్కింగ్ ఏరియాలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపారు. వివరాలు ఇలా.. ప్రభుత్వ ఆస్పత్రి పార్కింగ్ ఏరియాలో ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడిపోగా చికిత్స కోసం స్థానికులు ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆ వ్యక్తి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి వయస్సు 40 నుంచి 45, నలుపు, తెలుపు గల టీషర్ట్, బ్లూకలర్ జీన్స్ ధరించినట్లు తెలిపారు. సంబంధీకులు ఉంటే వన్ టౌన్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

### మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**నిజామాబాద్ సిటీ :** తెలంగాణా మున్సిపల్ ఎంప్లాస్ జిల్లా యూనియన్ క్యాలెండర్, డైరీని మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ ఆవిష్కరించారు. సోమవారం బల్దియా కార్యాలయంలో మున్సిపల్ ప్రాజెక్టు ఆఫీసర్ చిదుర రమేష్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు ఆయన్ను కలిశారు. కమిషనర్ దిలీప్‌కుమార్‌కు వారు నూతన డైరీని అందజేశారు.

### ఉగాది పురస్కారం అందుకున్న కోరట్‌పల్లి ఆనంద్

**ఇందల్వాయి :** సామాజిక సేవరంగంలో కృషి చేసినందుకు కోరట్‌పల్లి ఆనంద్ జాతీయ స్థాయి ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. ఈమేరకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం రాత్రి శ్రీ ఆర్యాణి సకల కళావేదిక ఆధ్వర్యంలో ఆనంద్‌కు పురస్కారపత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.